క్లుప్తంగా

అతివేగం ప్రమాదకరం



వాహనదారులకు సూచనలు చేస్తున్న యాదగిరిగుట్ట ఏసీపీ రమేష్

యాదగిరిగుట్ట: అతి వేగంతో వాహనాలు నడిపితే జీవితాలు కోల్పోవాల్సి వస్తుందని యాదగిరిగుట్ట ఏసీపీ రమేష్ అన్నారు. భువనగిరి బైపాస్ రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదాన్ని దృష్టిలో పెట్టుకొని గురువారం సాయంత్రం వేళ యాదగిరి క్షేత్రానికి వచ్చిన భక్తుల వాహనాలను నిలిపి పట్టణ సీఐ రమేష్‌తో కలిసి కౌన్సిలింగ్ ఇచ్చారు. సంక్రాంతి పండుగ ముగిసిన నేపథ్యంలో జాతీయ రహదారులపై వాహనాల రద్దీ పెరిగిందని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అంతకు ముందు వాహనదారుల డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీలను పరిశీలించారు. ఆయన వెంట పట్టణ ఎస్సైలు, ఏఎస్సైలు, కానిస్టేబుళ్లు ఉన్నారు.

20న గీత కార్మికుల ధర్నా



మాట్లాడుతున్న బొలగాని జయరాములు

ఆత్మకూరు(ఎం): కలెక్టరేట్ ఎదుట ఈ నెల 20న నిర్వహించనున్న గీత కార్మికుల ధర్నాను విజయవంతం చేయాలని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొలగాని జయరాములు, రాష్ట్ర నాయకుడు బీసు చందర్ గౌడ్ కోరారు. గురువారం ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో జరిగిన కల్లు గీత కార్మిక సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడారు. గీత కార్మికులకు సేఫ్టీ మోకులు అందించాలని, పెండింగ్‌లో ఉన్న కల్లుగీత కార్మికుల ఎక్స్‌గ్రేషియా నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు రంగ సత్యనారాయణ, నాయకులు మల్లం సత్యనారాయణ, నాతి రాజు, చెరుకు మల్లేశం గౌడ్, నాతి బాలరాజు, లోడి వెంకటయ్య పాల్గొన్నారు.

యాదగిరి కొండపై రిఫ్రిజిరేటర్ల ఏర్పాటు



రిఫ్రిజిరేటర్‌ను ప్రారంభిస్తున్న వాసవీక్లబ్ ప్రతినిధులు

యాదగిరిగుట్ట : వాసవీక్లబ్ వనస్థలిపురం, వాసవీక్లబ్ వనిత వనస్థలిపురం ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ సన్నిధిలో గురువారం రిఫ్రిజిరేటర్లను ఏర్పాటు చేశారు. వాసవీక్లబ్ ఇంటర్‌నేషనల్ ప్రెసిడెంట్ గుడ్ విల్ విజిట్ సందర్భంగా భక్తుల సౌకర్యార్థం కొండపైన, ఆయా ప్రాంతాల్లో రూ.2.50లక్షలతో 5 రిఫ్రిజిరేటర్లు ఏర్పాటు చేసినట్లు క్లబ్ ప్రతినిధులు తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

భూదాన్‌పోచంపల్లి: మండలంలోని వంకమామిడి గ్రామానికి చెందిన గాలి కేతమ్మ అనారోగ్యంతో మృతిచెందింది. ఆమె మృతదేహాన్ని గురువారం పీఏసీఎస్ వైస్‌చైర్మన్ సామ మోహన్‌రెడ్డి సందర్శించి, నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. నివాళులర్పించిన వారిలో మాజీ సర్పంచ్ బొడిగె శంకరయ్యగౌడ్, మాజీ ఉపసర్పంచ్ జింక జంగయ్య, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు చింతల శ్రీశైలం, నాయకులు చుక్క యాదయ్య, యలమల్ల యాదగిరి, చెక్క వెంకటేశ్, గాలిస్వామి, సత్యం, విష్ణు, రమేశ్ తదితరులున్నారు.

ఎక్స్‌గ్రేషియా నిధులు విడుదల చేయాలి

రామన్నపేట: పెండింగ్‌లో ఉన్న కల్లుగీత కార్మికుల ఎక్స్‌గ్రేషియా నిధులు విడుదల చేసి బాధిత కుటుంబాలను ఆదుకోవాలని తెలంగాణ కల్లుగీత కార్మికసంఘం రాష్ట్రకమిటీ సభ్యుడు రాగిరు కృష్ణయ్య కోరారు. గురువారం రామన్నపేటలో నిర్వహించిన కల్లుగీత కార్మికసంఘం మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. బావండ్లపల్లి బాలరాజు, పులి భిక్షం, ఎర్ర రవిందర్, జితేందర్, మునుకుంట్ల లెనిన్, అంతటి సత్తయ్య, ఎర్ర కాటమయ్య, గుణగంటి మల్లేశం, పల్లె సత్యం, ఆకటి శ్రీను, కూనూరు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు

వలిగొండ: వలిగొండ మండలంలోని గోకారం గ్రామంలో సంక్రాంతి సందర్భంగా చెర్క జగన్నాథం మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు ట్రస్ట్ చైర్మన్ పబ్బు నారాయణ ఆధ్వర్యంలో గురువారం బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి చెర్క భవాని, రెండవ బహుమతి రావుల మనస్విని, మూడవ బహుమతి దేశపాక లావణ్య అందుకున్నారు. ట్రస్ట్ చైర్మన్ నారాయణ, సురేష్ మాట్లాడుతూ.. భవిష్యత్‌లో ట్రస్ట్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మద్దెల రాజయ్య, చెర్క వెంకటేశం, తుర్కపల్లి సురేందర్, పబ్బు యాదగిరి, దేశపాక బాబు, నారి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

బహుమతుల అందజేత

సంస్థాన్ నారాయణపురం: సీపీఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శేరిగూడెం గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన క్రికెట్ పోటీల్లో విజేతలకు గురువారం బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి శేరిగూడెం, ద్వితీయ బహుమతి కంకణాలగూడెం గ్రామాల యువత సాధించాయి. వారికి సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్‌చారి బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు సుర్కంటి శ్రీనివాస్‌రెడ్డి, కర్నాల భిక్షం, సుదర్శన్, శ్రీనివాస్‌రెడ్డి, మల్లారెడ్డి, రాములు, నర్సింహ, బస్వారెడ్డి, నర్సిరెడ్డి, నారాయణరెడ్డి, సత్తిరెడ్డి తదితరులున్నారు.

బస్టాండ్ బోర్డు మారలే..

భువనగిరిటౌన్ : కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ స్టేట్ (టీఎస్)ను తెలంగాణ (టీజీ)గా మారుస్తూ కొన్ని నెలల క్రితమే ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా టీఎస్ ఆర్టీసీ పేరును టీజీఎస్ ఆర్టీసీగా మార్చింది. కానీ భువనగిరి బస్టాండ్ బోర్డు మాత్రం ఇంకా టీఎస్ ఆర్టీసీగానే కొనసాగుతోంది. బస్టాండ్ బోర్డుపై టీఎస్ ఆర్టీసీగా పేరును టీజీఎస్ ఆర్టీసీగా మార్చేందుకు అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు.



టీఎస్ ఆర్టీసీగా ఉన్న భువనగిరి బస్టాండ్ బోర్డు

రోడ్డు ప్రమాదాలకు చెక్

ఆత్మకూరు(ఎం) : రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు నడుం బిగించారు. ఇందులో భాగంగా ఆత్మకూరు(ఎం), రాయిపల్లి, రహీంఖాన్‌పేట, కప్రాయపల్లి స్టేజీల వద్ద బుధవారం ఎస్‌ఐ ఎస్. కృష్ణయ్య ఆధ్వర్యంలో బారికేడ్లు, బొల్లార్డ్స్, స్టాపర్లను ఏర్పాటు చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. వాహనాల వేగాన్ని తగ్గించడం ద్వారా ప్రమాదాలు జరగకుండా ఉంటాయని పేర్కొన్నారు.



ఆత్మకూరు(ఎం)లో రోడ్డుపై ఏర్పాటు చేసిన బారికేడ్లు

నాణ్యతపై నీలినీడలు



సర్వీస్‌రోడ్డు వెంట నిర్మించిన డ్రైనేజీ పైకప్పు కూలడంతో అందులో పడిపోయిన టిప్పర్



డ్రైనేజీ పైకప్పు కూలడంతో అటుగా వాహనాలు వెళ్లకుండా అడ్డుపెట్టిన దృశ్యం

- చౌటుప్పల్ పట్టణంలో అస్తవ్యస్తంగా డ్రైనేజీల నిర్మాణం
- కొద్దిరోజుల్లోనే కూలిపోతున్న డ్రైనేజీ కాల్వలు

చౌటుప్పల్: చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మాణంలో భాగంగా సర్వీస్‌రోడ్ల వెంట గత ఆరు నెలల క్రితం చేపట్టిన డ్రైనేజీ నిర్మాణ పనుల్లో నాణ్యతాలోపం స్పష్టంగా కనిపిస్తోంది. పూర్తిగా నాసిరకంగా నిర్మాణ పనులు జరుగుతుండడంతో ఆయా నిర్మాణాలు ఎక్కడికక్కడ కూలిపోతున్నాయి. నిర్మాణం పూర్తయి పది రోజులు కాకుండానే కూలిపోతున్నాయని, నిర్మాణ దశలోనే డ్రైనేజీలు ఇలా దెబ్బతింటుంటే భవిష్యత్‌లో ఇంకెన్ని అవస్థలు పడాల్సి వస్తుందోనని స్థానికులు పేర్కొంటున్నారు.

ఆర్డీఓ కార్యాలయం రోడ్డు నుంచి బీఈడీ కళాశాల వరకు..

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయానికి వెళ్లే దారి నుంచి వలిగొండ క్రాస్‌రోడ్డు దాటాక ఎలిమినేటి మాధవరెడ్డి బీఈడీ కళాశాల వరకు జాతీయ రహదారికి ఇరువైపులా సర్వీస్ రోడ్ల వెంట డ్రైనేజీలను నిర్మిస్తున్నారు. ఇందులో భాగంగా వలిగొండ క్రాస్‌రోడ్డు నుంచి బీఈడీ కళాశాల వరకు ఇరువైపులా సర్వీస్‌రోడ్డు, డ్రైనేజీలు నిర్మిస్తున్నారు. మిగతా ప్రాంతంలో మాత్రం గతంలోనే హైవే రోడ్డు అంచు వద్ద నిర్మించిన డ్రైనేజీలను ప్రస్తుతం మరోవైపునకు (దుకాణాలు, నివాస సముదాయాల ముందు వైపునకు) నిర్మిస్తున్నారు.

ఇప్పటికే మూడు ప్రాంతాల్లో ధ్వంసం

భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని డ్రైనేజీ పనులు చేపట్టాల్సి ఉన్నా.. తూతూ మంత్రంగా చేస్తున్నట్లు అనిపిస్తోంది. నామమాత్రపు బరువు కలిగిన వాహనాలు రాకపోకలు సాగిస్తేనే డ్రైనేజీలు ధ్వంసం అవుతున్నాయి. కేవలం రోడ్డు క్రాసింగ్‌ల ప్రాంతాల్లోనే సిమెంట్ బెడ్స్ మందంగా పోయడం, అందులో వినియోగించే ఐరన్ రాడ్లు నాణ్యతతో కూడినవి పెట్టడం చేస్తున్నారు. ఇక మిగతా ప్రాంతాల్లో మాత్రం నాణ్యత పాటించడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే పట్టణంలో మూడు ప్రాంతాల్లో టిప్పర్‌లారీ, ట్రాక్టర్, డీసీఎం వాహనాలు డ్రైనేజీలపైకి వెళ్లగా అవి కూలిపోయాయి. ఇప్పుడే పరిస్థితి ఇలా ఉంటే రానున్న రోజుల్లో ఇంకెన్ని ప్రాంతాల్లో డ్రైనేజీలు కూలిపోతాయోనని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా నిర్మాణ పనుల డిజైన్‌తోపాటు నాణ్యత విషయంలో సంబంధిత శాఖ అధికారులు పర్యవేక్షించాలని, మున్సిపల్ అధికారులు కూడా బాధ్యత తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

నిర్మాణం ఇష్టారాజ్యంగా మారింది



పట్టణంలో చేపట్టిన డ్రైనేజీల నిర్మాణం ఇష్టారాజ్యంగా మారింది. దుకాణదారులు, ఇళ్ల యజమానుల అభిప్రాయాన్ని తీసుకోలేదు. ఇష్టారీతిలో పనులు చేసుకుంటూ పోతున్నారు. సర్వీస్‌రోడ్ల వెంట వ్యాపారాలు చేయలేని పరిస్థితి నెలకొంది. సగం సగం పనులు చేస్తున్నారు. చేసిన పనుల్లో కూడా నాణ్యత లోపించింది.

– డిల్లీ శంకర్‌రెడ్డి, కిరాణం అసోసియేషన్ అధ్యక్షుడు

నేటి యువతపైనే దేశ భవిష్యత్ ఆధారం



విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ మద్దిలేటి

భూదాన్‌పోచంపల్లి: నేటి యువతపైనే దేశ భవిష్యత్ ఆధారపడి ఉందని మహాత్మాగాంధీ యూనివర్సిటీలోని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ మద్దిలేటి పసుపుల అన్నారు. గురువారం భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ 1, 2 యూనిట్‌ల ద్వారా నిర్వహించిన వారం రోజుల శీతాకాల ప్రత్యేక శిబిరం ముగింపు సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఎన్ఎస్ఎస్‌లో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతీయ సేవా పథకం కార్యక్రమాల ద్వారా విద్యార్థులు తమ వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలన్నారు. వారం రోజుల శిబిరం ద్వారా నేర్చుకొన్న విషయాలు, సర్వే ఫలితాలను విశ్లేషించి గ్రామాభివృద్ధికి తగిన సూచనలు చేయాలన్నారు. డ్రగ్స్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడంలో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలన్నారు. విద్యార్థులు గ్రామాభివృద్ధి, సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సురేశ్‌రెడ్డి, కౌన్సిలర్ కొంగరి కృష్ణ, మాజీ సర్పంచ్ దారెడ్డి మల్లారెడ్డి, మాజీ వార్డుసభ్యులు బండారు ప్రకాశ్‌రెడ్డి, ఇట్టమోని నరేందర్, లింగస్వామి, కొండమడుగు రాజు, ఇటమోని లక్ష్మయ్య, కొండమడుగు మైసయ్య, అంజయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు సాయివర్ధన్, జ్యోతి పాల్గొన్నారు.

పాలడుగు వాసికి డాక్టరేట్



శివశంకర్

మోత్కూరు: మోత్కూరు మండలం పాలడుగు గ్రామానికి చెందిన బొడిగె శివశంకర్ ఉస్మానియా విశ్వ విద్యాలయం నుంచి డాక్టరేట్ పొందారు. విశ్వ విద్యాలయంలోని చరిత్ర విభాగం నుంచి ప్రొఫెసర్ అడపా సత్యనారాయణ పర్యవేక్షణలో ట్రైబల్ రిలీజియన్ ఇన్ ఇండియా ఏ స్టడీ ఆఫ్ గోండ్స్ అండ్ కొండారెడ్డీస్ ఇన్ తెలంగాణ (1936–2020ఏ.డి) అంశంపై పరిశోధన చేసినందుకుగాను ఆయనకు డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా గురువారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ.. పరిశోధనలో భాగంగా తనకు సహకారాన్ని అందించిన పర్యవేక్షకులు ప్రొఫెసర్ సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు.

మాదిగల హక్కుల సాధనకు కృషి చేయాలి



నియామక పత్రం అందుకుంటున్న కర్ణ

మోత్కూరు: మాదిగల హక్కులు, సంఘం అభివృద్ధి కోసం మాదిగ హక్కుల దండోరా కమిటీలు కృషి చేయాలని దండోరా రాష్ట్ర అధ్యక్షుడు కొంగరి శంకర్ కోరారు. గురువారం మోత్కూరు మండల కేంద్రంలో మాదిగ హక్కుల దండోరా కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాదిగ హక్కుల దండోరా యాదాద్రి జిల్లా ఇన్‌చార్జ్‌గా మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం గ్రామానికి చెందిన గుగ్గిళ్ల కర్ణను నియమించారు. మండల అధ్యక్షుడిగా ఎర్రవెల్లి నగేష్, ప్రధాన కార్యదర్శిగా ఇటికాల నగేష్, ఉపాధ్యక్షుడిగా కేసగల్ల రాజు, యువజన విభాగం మండల అధ్యక్షుడిగా గుగ్గిళ్ల రాజు, ప్రధాన కార్యదర్శిగా పందుల మనోజ్, ఉపాధ్యక్షుడిగా ఇటికాల సందీప్, మాదిగ స్టూడెంట్స్ యూనియన్ మండల అధ్యక్షుడిగా చిర్రగూడూరి గణేష్, ఉపాధ్యక్షుడిగా జిట్ట గౌతమ్ నియామకమయ్యారు. సమావేశంలో మాదిగ హక్కుల దండోరా నాయకులు గడ్డం యాదగిరి, బోడ ముత్తయ్య, చెడిపల్లి సాయి, సందీప్, వంశీ పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు ఇప్పించాలి



ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు సమస్యలు వివరిస్తున్న టీపీఏఓల సంఘం ప్రతినిధులు

యాదగిరిగుట్ట: మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే ఇప్పించేలా కృషి చేయాలని టీఏపీఓల సంఘం వ్యవస్థాపకుడు ఎర్ర నారాయణ కోరారు. ఈమేరకు గురువారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను యాదగిరిగుట్టలో కలిసారు. పే స్కేల్‌ను సైతం విడుదల చేసేలా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు శ్రీలక్ష్మి, టిజరరీ అరుణ, ఇంజనీర్ కన్సల్టెంట్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్, యశోధ, కరుణాకర్, కిషన్, పుష్పా, టీఏలు బాలరాజు, వెంకటనారాయణ, వెంకటేషం, భవాని, జ్యోతి, సీవోలు రమాదేవి, శ్రీలత, లక్ష్మీరాజ్యం, యాకూబ్ తదితరులున్నారు.

భూములు అమ్మితే చూస్తూ ఊరుకోం

- మదర్ డెయిరీ మాజీ చైర్మన్ శ్రీకర్‌రెడ్డి



మాట్లాడుతున్న లింగాల శ్రీకర్‌రెడ్డి

యాదగిరిగుట్ట : సంస్థ నష్టాల్లో ఉందన్న సాకుతో భూములు అమ్మకానికి పెడితే చూస్తూ ఊరుకోబోమని మదర్ డెయిరీ మాజీ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి హెచ్చరించారు. యాదగిరిగుట్టలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసేనాటికే మదర్ డెయిరీ నష్టాల్లో ఉండగా లాభాల్లోకి తీసుకువచ్చేందుకు కృషి చేశామన్నారు. గత ఏడాది జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అడగోలు హామీలిచ్చి డైరెక్టర్లను గెలిపించుకుందన్నారు. లీటర్‌కు నాలుగు రూపాయలు పెంచడంతో పాటు రూ.20 కోట్ల గ్రాంట్ తీసుకువస్తామని మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు హామీ ఇచ్చారని, ఐదు నెలలు గడుస్తున్నా ఏ ఒక్కటీ నెరవేర్చలేదన్నారు. సంస్థ నష్టాల్లో ఉందని చిట్యాలలో 32 ఎకరాలు, మిర్యాలగూడలో ఎకరం 50గుంటల భూమిని అమ్మడానికి చైర్మన్, పాలకవర్గం సిద్ధమైందన్నారు. గతంలో చైర్మన్లుగా ఉన్నవారంతా సంస్థ భూములను కాపాడితే.. ఇప్పుడు వచ్చిన చైర్మన్, కాంగ్రెస్ ప్రభుత్వం సంస్థ భూములను అమ్మకానికి పెట్టాలని ప్రయత్నిస్తుందని ఆరోపించారు. నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పాడి రైతులతో కలిసి ఉద్యమిస్తామన్నారు. సమావేశంలో మదర్ డెయిరీ చైర్మన్ అలివేలు రంగారెడ్డి, మాజీ డైరెక్టర్లు ఒగ్గు భిక్షపతి, వెంకటరాంరెడ్డి, దొంతిరి సోమిరెడ్డి, పాల సంఘం చైర్మన్లు మారెడ్డి కొండల్ రెడ్డి, సందిలా భాస్కర్‌గౌడ్, నాయకులు గడ్డమీది రవీందర్‌గౌడ్, కసావు శ్రీనివాస్, పాండవుల భాస్కర్‌గౌడ్, తిరుమలేష్, బీర్ల మహేష్, రేపాకస్వామి తదితరులు పాల్గొన్నారు.

బస్సు నడపాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న శ్రీనివాస్ గౌడ్

మోత్కూరు: నల్లగొండ, వరంగల్ బస్సును మోత్కూరు మీదుగా నడపాలని కోరుతూ గురువారం నల్లగొండలో రీజనల్ మేనేజర్ జాన్‌రెడ్డికి బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వరంగల్‌కు వెళ్లాలంటే సరైన రవాణా మార్గం లేక రాయగిరి, జనగామ, తొర్రూరు నుంచి వెళ్తున్నారన్నారు. త్వరలో వరంగల్, నల్లగొండ బస్సును మోత్కూరు మీదుగా నడిపించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆర్ఎం హామీ ఇచ్చినట్లు బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, సోము యాదవ్ తెలిపారు.

క్షేత్రస్థాయి పరిశీలన పక్కాగా ఉండాలి



బొమ్మలరామారం: రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న అదనపు కలెక్టర్ వీరారెడ్డి



రామన్నపేట: వెల్లంకిలో భూములను పరిశీలిస్తున్న అధికారులు

బొమ్మలరామారం: సాగుకు యోగ్యం కాని భూముల గుర్తింపు కోసం చేపట్టిన క్షేత్రస్థాయి పరిశీలన పక్కాగా ఉండాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. బొమ్మలరామారం మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో గురువారం రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులతో రైతు భరోసాపై నిర్వహించిన రివ్యూ సమావేశంలో ఆయన మాట్లాడారు. సాగుకు యోగ్యం కానీ భూములతో పాటు హెచ్ఎండీఏ, వైటీడీఏ వెంచర్లు, అక్రమ లేఅవుట్‌లు, ఎల్ఆర్ఎస్ డేటా, పరిశ్రమల భూములు, రోడ్లు, కాలువలు, వాణిజ్య భూములు, కొండలు, బండరాళ్లు, గోదాములు, కంపెనీలు, ఫామ్‌హౌజ్‌లను క్షేత్ర స్థాయిలో సర్వే బృందాలు డేటా సేకరణ పకడ్బందీగా ఉండాలన్నారు. మండలంలో గురువారం సాగుకు యోగ్యం కాని సుమారుగా 120 ఎకరాలకు పైగా భూమిని గుర్తించిన సర్వే సిబ్బంది అదనపు కలెక్టర్‌కు నివేదిక అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంఆర్ఐ వెంకట్ రెడ్డి, సర్వేయర్ శ్రీనివాస్, ఏఓ దుర్గేశ్వరి, ఏఈఓ మౌనిక రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్హులను గుర్తించేందుకు క్షేత్రస్థాయి సర్వే

రామన్నపేట: వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించడంతోపాటు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అర్హులను ఎంపిక కోసం మండల అధికారుల బృందం గురువారం రామన్నపేట, సిరిపురం, వెల్లంకి గ్రామాల్లో సర్వే నిర్వహించారు. వెల్లంకి రెవెన్యూ గ్రామ పరిధిలో 326, 327 సర్వే నంబర్లు రామన్నపేటలోని 239 సర్వేనంబర్‌లో వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించారు. అదేవిధంగా అనధికారిక లే అవుట్లను గుర్తించారు. వారిలో మండల ప్రత్యేక అధికారి రాఘవరెడ్డి, తహసీల్దార్ లాల్‌బహదూర్, ఎంపీడీఓ యాకుబ్‌నాయక్, వ్యవసాయాధికారి ఎజాజ్‌అలీఖాన్, ఆర్ఐ శోభ విస్తరణాధికారులు శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు మోహన్, సుధ ఉన్నారు.

మార్గదర్శకాలపై సూచనలు

బొమ్మలరామారం: ప్రభుత్వ పథకాలకు అర్హులైన లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని మండల నోడల్ అధికారి జ్యోతి కుమార్ అన్నారు. గురువారం బొమ్మలరామారంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల లబ్ధిదారుల ఎంపికలో పాటించాల్సిన మార్గదర్శకాలపై పలు సూచనలు చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన వ్యవధిలోనే లక్ష్యాలు పూర్తి చేయాలన్నారు. సమావేశంలో ఎంపీడీఓ రాజా త్రివిక్రమ్, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీఓ శ్రీమాళిని, ఇరిగేషన్ డీఈఈ కవిత, ఏఓ దుర్గేశ్వరి, ఏఈ రామారాజు, ఏఈఓ మౌనిక పాల్గొన్నారు.

గ్రామాల్లో రైతు భరోసా సర్వే

అడ్డగూడూరు: కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, రేషన్ కార్డుల పంపిణీకి చేపట్టిన సర్వేను గురువారం అడ్డగూడూరు మండలంలోని కంచనపల్లి, గోవిందాపురం, మానాయికుంట, గట్టుసింగారంలో మండల స్పెషల్ అధికారి కృష్ణ, తహసీల్దార్ శేషగిరి రావు పరిశీలించారు. వారి వెంట వ్యవసాయ విస్తరణ అధికారి పాండురంగా చారి, ఆర్ఐ రాజేష్, నగేష్, ఏఈఓ దయాకర్ పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలి



కంచనపల్లిలో సర్వేను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ గంగాధర్

వలిగొండ: సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపికను అధికారులు పారదర్శకంగా చేపట్టాలని అదనపు కలెక్టర్ గంగాధర్ అన్నారు. గురువారం వలిగొండ మండలంలోని నాగారం, కంచనపల్లి, లోతుకుంట, దుప్పెల్లి, చిత్తాపురం, పొద్దటూరు గ్రామాల్లో స్థానిక అధికారులు నిర్వహించిన సర్వేను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా నాగారం, కంచనపల్లిలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం పేదలకు అందించే సంక్షేమ పథకాలైన రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, భూమి లేని రైతు కూలీలకు రూ.12 వేలు అందజేసే ప్రక్రియ సర్వేను అధికారులు తప్పులు దొర్లకుండా, పారదర్శకంగా ఎంపిక చేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జగన్నాథం, ఎంపీడీఓ జితేందర్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి అంజనీదేవి, ఆర్ఐలు మనోహర్, కరుణాకర్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్టలో సర్వే



సర్వే నిర్వహిస్తున్న తహసీల్దార్ దేశ్యా నాయక్

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని సాధువెల్లి, రామాజీపేట, గుండ్లపల్లి గ్రామాల్లో గురువారం అధికారులు రైతు భరోసా సర్వేను నిర్వహించారు. ఈ సందర్భంగా సాగుకు యోగ్యం కాని భూములు, గుట్టలు, లేఅవుట్‌లు ఉన్న స్థలాలు గుర్తించారు. కార్యక్రమంలో తహసీల్దార్ దేశ్యానాయక్, వ్యవసాయాధికారి సుధారాణి, ఎంపీడీఓ నవీన్ కుమార్, ఎంపీఓ సలీం, ఆర్ఐలు విజయసింహారెడ్డి, శ్రీకాంత్, ఏఈఓలు పాల్గొన్నారు.

సర్వే పూర్తి చేయాలి

సంస్థాన్ నారాయణపురం: ప్రభుత్వ పథకాల సర్వేను పారదర్శకంగా పూర్తి చేయాలని మండల ప్రత్యేకాధికారి, భూసేకరణ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ అన్నారు. గురువారం ఆమె మండల ప్రత్యేకాధికారిగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రమోద్‌కుమార్, ఎంపీఓ నర్సింహారావు, ప్రశాంతి తదితరులున్నారు.



జయశ్రీని సన్మానిస్తున్న అధికారులు

రైతు భరోసా సర్వే పరిశీలన



టంగుటూరు గ్రామంలో రైతు భరోసా సర్వేను పరిశీలిస్తున్న ఆర్డీఓ అమరేందర్

ఆలేరురూరల్: ఆలేరు మండలంలోని టంగుటూరు గ్రామంలో చేపట్టిన రైతు భరోసా సర్వేను ఆర్డీఓ కృష్ణారెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎక్కడా తప్పులు లేకుండా పకడ్బందీగా సర్వే నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ అంజిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారులు, కార్యదర్శులు తదితరులున్నారు.

జైపాల్‌రెడ్డికి నివాళి

మోత్కూరు: మున్సిపల్ కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్ ఆధ్వర్యంలో గురువారం కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్‌రెడ్డి జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, అవిశెట్టి అవిలుమల్లు, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, బాలరాజు గౌడ్, పల్లపు సమ్మయ్య, బాలెంల మధు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమతుల ఆహారంతో ఆరోగ్యం



రామన్నపేట: కళాప్రదర్శన ఇస్తున్న కళాకారులు

రామన్నపేట: సమతుల ఆహారంతో మెరుగైన ఆరోగ్యం సాధ్యమని ఇనిస్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ డెవలప్‌మెంట్ సంస్థ ఆర్గనైజర్ చిరుమర్తి ఉదయ్, జిల్లా కో ఆర్డినేటర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. సంస్థ ఆధ్వర్యంలో సమతుల ఆహారం ప్రాధాన్యతను తెలియజేస్తూ కళాకారులు గురువారం రామన్నపేట మండలంలోని కక్కిరేణిలో కళా ప్రదర్శన ఇచ్చారు. అయోడిన్ ఉప్పుతో కలిగే అనర్థాలను, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా సరఫరా చేసే ఆహారం ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త వేముల సైదులు, అంగన్‌వాడీ టీచర్లు సుధ, ఉమ, యశోధ, వసంత, ఏఎన్ఎం కేతమ్మ, ఆశా కార్యకర్తలు కవిత, మంగమ్మ, ధనమ్మ, కళాకారులు అరుణ్, భిక్షపతి, వెంకన్న, శ్రీను, సైదులు తదితరులు పాల్గొన్నారు.